

ఆరచేతుల్ని కళ్ళకద్దుకుని ఎదురుగా వున్న కిటికీలోనుంచీ బయటకు చూసిన నాకు మహాశ్చర్యం వేసింది.

నా ఆశ్చర్యానికి కారణమయింది ఏమంత బ్రహ్మాండమయింది కాదు. చింతచెట్టు కింద రాత్రికి రాత్రి వెలిసిన ఓ గుడారం. యూరియా సంచుల్తో, చిరిగిపోయిన టార్పాలిన్ ముక్కల్తో, ఈత చాపల్తో అలంకరించబడిన గుడారమది. ఆ గుడారం లాంటి గుడిసె ఐదు ప్రాణుల్ని ఆదుకుని రక్షణ కల్పించటం నిజంగానే ఆశ్చర్యకరమైన విషయం!

ఆదివారం కావటంచేత నెమ్మదిగా దిండునానుకుని గుడిసెకేసి చూస్తూ పడుకున్నాను. చింతచెట్టుకొమ్మకు ఓ పాత చీర జోలెలా వేలాడుతోంది.



# కిటికీ

యం. అన్నపూర్ణ

అందులో ఓ పిల్లవాడో లేదా పిల్లో ఉన్నట్టుంది. గుడిసె ముందు ఓ మగవాడు. పెరిగిన గడ్డంతో చింపిరి జుట్టుతో మోకాళ్ళ మీద కూచుని వున్నాడు. ఓ ఆడమనిషి చెట్టు పక్కగా మూడు రాళ్ళు పెట్టి పొయ్యిచేసింది. చుట్టూ వున్న పుల్లల్ని, కంపల్ని ఏరి పెడ్తోంది. ఓ పన్నెండేళ్ళ పాప రెండు సిల్వర్ గిన్నెల్తో నీళ్ళకని వెళ్తోంది. ఇంకో ఏడేళ్ళ పాప జోలె ఊపుతోంది. గుడిసె సమీపానే వుండడంచేత అక్కడ జరుగుతున్న, అక్కడున్న వస్తువులు సైతం నా కంట పడుతున్నాయి.

ఆరు గదులున్న ఈ యింట్లో నా అర్ధాంగి ఇంకా అసౌకర్యాన్ని, అసంతృప్తిని వ్యక్తం చేస్తుంటుంది. మరి ఈ గుడిసెలో ఎలా జీవిస్తారు వీళ్ళు అనుకున్నాను. ఇంతలో ఊయల్లోని మా పాప కేర్ కేర్ మంది. వంటింట్లో మా ఆవిడ టిఫిన్ ప్రయత్నంలో వున్నట్టుంది ఏవో చప్పుళ్ళు వినిపిస్తున్నాయి.

మెల్లగా లేచి ఊయల్లోని పాపనందుకున్నాను. బొద్దుగా ముద్దుగా వుంది పాప. ఇప్పుడిప్పుడే దోగాడటం నేరుస్తోంది. మెల్లగా నేల పైన విడిచాను. పాకుతూ మళ్ళీ నా కాళ్ళ దగ్గరికే వచ్చి ఆ ఊ; ఊ, ఆ అంటూ ఏవో శబ్దాలు చేస్తోంది. మళ్ళీ ఎత్తుకుని వంటింట్లోకి నడిచాను. పాపను వాళ్ళమ్మకిచ్చి బాత్రూమ్ వైపు నడిచాను.

స్నానం చేస్తూ ఆలోచిస్తున్నాను. ఆ గుడిసెలోని వాళ్ళు ఎక్కడ స్నానం చేస్తారు. ఏం సోపువాసుకుంటారు అని. మళ్ళీ అనుకున్నాను. సోపు కొనే స్థోమత ఎక్కడుంటుంది వాళ్ళకు. అయినా వాళ్ళు రోజూ స్నానం చేయరు అని.

స్నానం చేసి గదిలోకొచ్చి బట్టలు మార్చుకుని యథాలాపంగా గుడిసె వైపు చూశాను. ఆడమనిషి పొయ్యిమీద గిన్నె పెట్టి పిండి పోసి కెలుకుతోంది. మగవాడు టీ కాబోలు తాగుతూ పాకుతూ వస్తున్న చిన్నపిల్లవాడికి ఆ 'టీ' నోటికందిస్తున్నాడు.

ఊయల్లో వున్నది పిల్లవాడు అని నిర్థారణ అయింది నాకు. పిల్లవాడి ఒంటి మీద చొక్కా కూడా లేదు. నల్లగా, బక్కగా వున్నాడు. ఈ కలికాలంలో ధరలు ఆకాశం అంటుతున్న ఈ రోజుల్లో వేల సంపాదనే ఏ మూలకూ సరిపోవడం లేదు. మరి వీడి సంపాదన ఎంత. దాంతో భార్యకు, పిల్లలకు ఏం పెట్టగలడు అనుకున్నాను.

టీ తాగాక బెలూన్లను పిల్లుల్లా కట్టి వాటికి కాగితాలు అతికిస్తున్నాడు వాడు. ఓహో వాడు అవి అమ్ముతాడు కాబోలనుకున్నాను. పావలా, అర్థరూపాయి డబ్బుల్ని పోగుచేసుకుంటాడేమో అనిపించింది.

ఇంతలో "అయిందా! ప్రకృతి కాంత దర్శనం. ఇంక టిఫెన్ చేద్దురుగాని రండి" అంటూ కేకేసింది మా ఆవిడ. ఆలోచనల్ని పక్కకునెట్టి వంటింట్లోకి వెళ్ళాను.

నేను లేవగానే చెట్టూచేమల్ని, కొండల్ని, సూర్యోదయాన్ని చూస్తుంటానని మా ఆవిడ వ్యంగ్యంగా అంటుంటుంది.

తనను తీసుకొచ్చి ఊరికి దూరంగా ఈ అడవిలో పడేశానని ప్రకృతి కాంత వుంటే ఈ కాంత అవసరం లేదని . ఏమైనా ప్రశాంతమైన ఈ వాతావరణం నా కెంతో ఇష్టమైంది. అందుకే ఊరికి దూరంగా ఇల్లు కట్టాను.

నాకు టిఫెన్ పెట్టి పాపకు జాన్సన్ ఆయిల్ రాస్తోంది శ్రీమతి. పాపకు వాడే జాన్సన్ ప్రాడక్ట్సు అన్నీ ఖరీదైనవే. వాటితో మరో ఇద్దరు పిల్లల్ని పోషించవచ్చు.

పాపం గుడిసెలోని పిల్లాడికి పాలు పోయడానికి కూడా వాళ్ళకు డబ్బులుండవేమో. అందుకే టీనీళ్ళు, ఏది దొరికితే అది పెడ్తుంటారు.

అయినా డబ్బు లేకపోవడం నిజంగా పాపమా? ఎంత చిత్రం కదా! మనిషి తన సౌకర్యానికి తయారుచేసుకున్న డబ్బు ఈ రోజు మనిషిపైన తన పెత్తనం చెలాయిస్తోంది. తనకు మనిషిని బానిస చేసుకుంది. ఈ డబ్బుతోనే సమస్త సౌఖ్యాలూ అనుకున్నాను.

ఈ రోజు నా ఆలోచనలు నాకే చిత్రంగా అనిపిస్తున్నాయి. ఇంట్లోనే కూర్చుంటే ఇంకా ఇలాంటి ఆలోచనల్తో మనసు పాడవుతుందని అలా కాస్సేపు ఊర్లోకి వెళ్దామని బయల్దేరాను.

మధ్యాహ్నం ఇల్లు చేరుకున్నాను. పాప నిద్రపోతోంది. భోంచేసి కాస్సేపు నడుం వాలుద్దామని గదిలోకి వెళ్ళాను. చిత్రం! నా చూపులు మళ్ళీ కిటికీ వైపే.

గుడిసె ముందు సత్తుపళ్ళాల్లో ముద్ద తింటూ


## కవి సమయం

ద్వేషాలు ఒకటొకటే మునిగిపోతూ వుంటే
తనివితీరా దీపోత్సవం చేసుకున్నారు
తీరాలు పంచుకున్న తిరిపాల తీర్థంకరులు
కెరటాలు కలిగుర్రాలై భవసాగరందాటిస్తాయని
అంగళ్ళ తిరునాళ్ళ ఆధ్యాత్మికుల అద్వైత విశ్వాసం!

సంకల్ప వికల్పాల సంక్షుభిత కాలక్షేపంలో
అల్పపీడనం మౌనం విరిగి వాయుగుండం విలయమై
నమ్మకాల చెలియలి కట్ట ఛిన్నాభిన్నమై
ఉనికిని ఊడ్చివేసే ఉప్పెన బద్దలవుతుందని
ఆత్మరతినధిగమించని జ్ఞాన సమాధులకు తెలియదు!

సముద్రం ఎన్నడూ సాత్వికంకాదు
దీవుల్ని దిగమింగేరజస్తమో విహారి
నదుల్ని చేరదీసి మాయంజేసే మాయావి
భూమిని నంజుకతినే భూభక్షక వినోది
పంచభూతాల్ని చెరబట్టే విశ్వవిజేత!
పసుల్ని పసులకాపర్లని మెల్లగామింగి
పవళింపు సేవ ప్రదర్శించే కొండచిలువలా
సముద్రం యోగనిద్రలో ప్రశాంతంగా కనిపిస్తుంది
అచ్చం అమెరికావాడి డాలరు నవ్వులు నవ్వుతుంది
కలియబడే కత్తి పడవలకు మిత్తి చూపుతుంది
కేరింతల కెరటాల విందుకొలువు తీర్చి
వెన్నెల వీథుల్లోకి చేపల్ని చేరబిలిచి
నమ్మినబంట్లు మొసళ్ళ తిమింగలాలను వదిలి
బలిదేవతలా సంబరాలు ప్రకటిస్తుంది సముద్రం
శరణాగతులకు దయచేసే దయాభిక్ష జలసమాధి –

నదుల జబర్దస్తీ సంగమాలతో
సద్యోరాజ్యాలు వెలార్చి
రత్నాకర రాజకీయాలు సాధిస్తూ
ఊళ్ళను పెళ్లగిస్తుంది సముద్రం –
జియోపాలటిక్సులో జిజీవిషలు క్రమంగా గల్లంతు
దిక్కులుచూపే దీపస్తంభాలు వెలగకుండా పతనం
సుడిగుండాలలో సముద్ర మథనంచేసే నావికులు
సుప్రభాతానికి తెరచేపల జెండాలెగురవేస్తారు–
సముద్రానికి నీతిలేదు పాపభీతి అంతకన్నాలేదు
సరసంగా భూమికి గాట్లుపెట్టి విరసంగా జొరబడే వైరస్ అది –



న్నారు అందరూ కూచొని. పిల్లవాడు పాకుతూ ఎవరి దగ్గరికెళ్తే వాళ్ళు తలో ముక్క వాడి నోట్లో పెడ్తున్నారు. కిటికీ తలుపు మూసి అటు తిరిగి పడుకున్నాను ఆలోచనలకు స్వస్తి చెప్పి.

సాయంకాలం ఐదు గంటలవుతోంది నేను లేచే సరికి. నిజానికి మా ఆవిడ అరుపులకే నాకు నిద్రాభంగమయింది. ఎవరినో గట్టిగా కేకలేస్తోంది.

"ఎవరే నిన్ను గేటు తీసుకురమ్మన్నారు? దరిద్రవు మొహమా! పద బయటకు. ఇంకోసారి ఇటు వచ్చావంటే చూడు. దొంగ మొహాలు ఏదో ఒకటి పట్టుకుపోవటానికి ఇలా కాపేసి వస్తుంటారు" అంటోంది.

మెల్లగా బయటికొచ్చి చూశాను. గుడిసెలోని ఏడేళ్ళ పాప, తమ్ముణ్ణెత్తుకుని గేటు దగ్గర నిలబడి వుంది.

పాపేమో మా ఆవిడ చంకనుంది.

నన్ను చూడగానే "చూశారా ఈ పిల్లల్ని గేటు దగ్గర చూడగానే పాప మెట్ల దాకా వచ్చింది. కాస్సేవుంటే ఇక్కణ్ణించి పడిపోయేది."

"అది చూడు ఇంకా ఎలా చూస్తోందో కదల కుండా. ఏయ్ వెళ్ళు" అంది ఆ పిల్లను గద్దించి.

ఆ పిల్ల మెల్లగా అక్కణ్ణించి కదిలి గుడిసె వైపు వెళ్ళింది.

పాపం పాపను చూసి ఆడుకోవాలనుకుందేమో పాపకైనా పిల్లల్ని చూడగానే సంతోషం వేసి వుంటుంది. లేమిలో వుట్టడం ఆ పిల్లల పాపమా?

అయినా పసిపిల్లలకు ఆర్థిక వ్యత్యాసాలు బీద, గొప్ప, కులం, మతం ఏవీ లేవు. పెద్దవాళ్ళకే ఇవన్నీ. ఈ పిల్లలే పెరిగితే మళ్ళీ పెద్దలకు మల్లే తయారవుతారు. పసితనం నిజంగా ఓ వరం అనుకుని ఏమీ మాట్టాడలేక పాపనెత్తుకుని లోనికి నడిచాను.

మా ఆవిడ కాస్త డబ్బులో వుట్టి పెరిగింది. ఆలోచనలు కూడా ఖరీదైనవే. నేను పేద కుటుంబం నుంచి వచ్చాను. నలుగురిలో ఒకడిని. కాస్త పేదరికం చవిచూసినవాడిని. నా ఆలోచనలు మా ఆవిడకు దరిద్రవు ఆలోచనలు. అందుకే మౌనాన్ని ఆశ్రయించాను.

ఏమిటో ఈ ఆదివారమంతా అంటిపెట్టుకున్న ఆలోచనల్తో అంతరించింది అనిపించింది.

మరుసటి రోజు, ఆ మరుసటిరోజు నేను ఆఫీస్ నుంచి రాగానే మా ఆవిడ ఆరోపణలు విన్నాను. రోజూ ఆ గుడిసె పిల్ల పిల్లాణ్ణి ఎత్తుకుని గేటు దగ్గరకొస్తుందట. మా పాప మెట్లు దిగడానికి వెళ్ళి కిందపడ్తోందట. "ఎక్కణ్ణించి వచ్చిచచ్చారో మనశ్శాంతి లేకుండా చేస్తున్నారు అంది. వెళ్ళి దాన్ని గట్టిగా గదమాయించండి" అంటూ వురమాయించింది.

నేను గేటు వైపు వెళ్ళేసరికి ఆ పిల్ల పారిపోయింది.

గురువారం ఉదయం నేను లేచేసరికి గుడిసెలో పిల్లవాడు గట్టిగా ఏడుస్తున్నాడు. తల్లి సముదాయిస్తోంది. టీ అన్నా తీసుకురా అంటోంది.

పైసల్లేవు అంటున్నాడు ఆమె భర్త అనుకున్నాను వాళ్ళ సైగల్ని బట్టి. ఆ పిల్లవాణ్ణి ఎత్తుకుని మా ఇంటి వైపు వస్తోంది ఆ పిల్ల.

బహుశా ఆకలికేమో అనుకున్నాను. మా ఆవిణ్ణి పిలిచి "రాత్రి అన్నం ఏమైనా వుంటే ఇవ్వు. పాపం వాడు ఆకలికేమో ఏడుస్తున్నాడు" అన్నాను.

"చాల్లేండి పెద్ద జాలి. ఓ రోజు అలవాటు చేస్తే ఇక రోజూ ఇలా వస్తారు. అయినా పనిమనిషికి సరిపోతుంది మిగిలింది. ఇంకెక్కడ వండను వీళ్ళందరికీ" అంటూ లోనికెళ్ళింది.

గేటు దగ్గర వాళ్ళ ఏడుపు వినిపిస్తున్నా నిస్సహాయంగా వుండిపోయా! ఓ పావలా ఇద్దామనిపించి మళ్ళీ అదో రాద్ధాంతమవుతుందని మనస్సు

## వేర్వేరు భాషలు

నేపాల్‌లోని జోర్పా అడవులలో నివసించే బారిబల్తి అనే ఆదివాసి తెగలోని మహిళలు మాట్లాడే భాష ఇతరులకు అర్థం కాదు. ఆఖరికి ఆ తెగలోని పురుషులకి కూడా తెలియదు. పురుషులు ఒక భాషలో మాట్లాడుతూ వుండగా స్త్రీలు మరో భాషలో మాట్లాడుకుంటూ వుంటారు. మగవారు మాట్లాడే మాటలు ఆడవారికి అర్ధమయినా స్త్రీల భాష మాత్రం పురుషులకు తెలియకుండా జాగ్రత్త పడుతూ వుంటారు. గత మూడు వేల సంవత్సరాలుగా ఈ సాంప్రదాయం ఇలాగే కొనసాగుతోందిట.



జనాల్ని జనపదాల్ని నదుల్ని నాగరికతల్ని ఊళ్ళని ఉదయాల్ని
గట్లని చెట్లని ప్రకృతి ఆయువుపట్లని మర్యాదగా మేసే మహాభోగి –
క్షణక్షణానికో సంక్షోభాన్ని సృష్టించి
ప్రతి సంక్షోభానికో భూఖండాన్ని మింగేస్తూ
చుక్కల చమ్కీలు అలంకరించుకునే అంతరిక్ష ఆసామి
అందుకే అర్భకులకు సముద్రంలోకైకస్వామి
వారు పరవశులై భూమి పరిమళాల్ని సమర్పిస్తారు
మృత్యువాతల ఒప్పందాలతో వాయిదాల ముక్తిని పొందుతారు –

ప్రవాసులకెప్పుడూ సముద్రం కోర్కెలు తీర్చే కల్పవృక్షం
కష్టజీవుల జీవధారల బతుకు దీవులు సముద్ర నైవేద్యం
శివాలెత్తిన సాగరసాక్షాత్కారంలో గరళం మహాప్రసాదం
తేలేది తూలేది ఏలేది వాలేది చివరకు మిగిలేది చెదిరిన స్వప్నం
స్వప్నానికి సత్యం నిషిద్ధం – సత్యానికి స్వప్నం అబద్ధం –
సముద్రం దృశ్య వాస్తవమేకాదు అదృశ్య రహస్యం కూడా
విషయం సత్యసాక్షాత్కారమే కాదు అసత్య సంహారం కూడా–
అడుగంటిన దీవుల తిరగబడిన స్వగతాలు
నీటికోటలో నిప్పను రాజేసే నిష్ఠుర నిజాలు
సహజ చైతన్య నిక్షేపాల్ని భగ్గుమనిపించే బడబానలాలు
ఆటుపోట్ల ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లో అస్తిత్వ పోరాటాలు
తిరుగుబాట్ల అనివార్యత మీద విముక్తి విశ్వాసాలు–
స్వేద ఛిద్రంలోంచి దూసుకవచ్చే ద్వీపాల మహాత్రాణ
క్రూరకెరటాల అణచివేతల ధిక్కరించే మహాప్రాణం –
చెల్లాచెదరైన గట్ల పునర్నిర్మాణం ఆశయాల సమావేశం
కూలిన మహావృక్షాల ప్రాణ ప్రతిష్ఠ ఆత్మవిశ్వాసాల పరాకాష్ట
భూమిని దక్కించుకునే రేణువుల క్రమ సమీకరణ
అస్తిత్వాకాంక్షల అరుణోదయ జలవిద్యుత్ ప్రసారం –

గట్టు మీద గజ ఈతగాడి తక్షణ కర్తవ్యం
సముద్ర దురాక్రమణనరికట్టే నిర్మాణ యుద్ధం
సమస్య తాను బయటపడటం కానే కాదు
మునగకుండా తన తరాలకు ఈత నేర్పడం
ముక్క చెక్కలైన గట్లను భూమిగా మార్చడం –
సముద్రం ఎప్పుడూ సామ్రాజ్యవాది
కవి సమయం ఇప్పుడు నిర్మాణ వేది
అల్పత్వాలను అతీతత్వాలను అధిగమిస్తూ
భూమిని మేలుకొలిపే కాలచక్షువు కవిత
అభివ్యక్తి ఆరాటం విముక్తి పోరాటం –

— జ్వాలాముఖి

నొక్కేశా.

ఆ రోజు సాయంత్రం ఇంటికొచ్చేసరికి మా పని మనిషి, మా ఆవిడ, ఇంకో ఇద్దరు గుడిసెగూడి వున్నారు. మా ఆవిడ ఏడుస్తోంది.

"ఏమిటి? ఏమైంది?" అన్నాను కంగారుగా. అక్కడున్న సుమారైన ఓ సిమెంట్ పైపులో నుంచీ మా పాప ఏడుపు వినిపిస్తోంది. దాన్ని ఎలా బయటకు తీయాలో తెలీలేదు.

పనిమనిషి బయటకు తెచ్చి కింద వదిలిందట. అది ఏవో పూలు కోసుకుంటుంటే అక్కడున్న పొడుగాటి సిమెంట్ పైపులోకి పాప పాకుతూ వెళ్ళిపోయిందిట. తాను పూలుకోసి వెదికితే ఏడుపు వినబడుతోందట. పాకుతూ దూరిపోయిన పాప మోకాళ్ళపై లేచి ఇరుక్కుని రాలేక ఏడుస్తోంది.

ఏం చేయాలో తోచలేదు. పైపు పగలగొట్టాలా? పాపకు దెబ్బ తగల్దు కదా! పగలగొట్టే శబ్దానికి ఏడుస్తుందేమో. ఏమిటి దారి అనుకున్నాను.

ఇంతలో తీసి వున్న గేటు నుంచి ఆ గుడిసె పిల్ల పిల్లాణ్ణి ఎత్తుకుని లోనికొచ్చింది. పిల్లాణ్ణి కింద వదిలి చూస్తూ నిలుచుంది. వాడేడుస్తూ పాకుతున్నాడు.

మెరుపులా నాకో ఆలోచనొచ్చింది. వాణ్ణి పైపు దగ్గర పడుకోబెట్టాను.



## కలల వాకిళ్ళలో...

కావాలనుకున్నపుడు కలలు రావు
వచ్చిన కలలు మనసుకి చేరువ కాలేవు...
మళ్ళీ వస్తే బావుండునన్పించే కలలు
కళ్ళ వాకిళ్ళలో ఎక్కువ కాలం నిలవవు...!
ఈ కలలు అందించే రసానుభూతిని
భరించలేక బరువెక్కుతుంది హృదయం!
'ఇది నిజమా?' అని కళ్ళు నులుముకునేసరికి.
కదిలిపోయిన కలల నీడలు...
కరిగిపోయిన అనుభూతులు...

— "కిరణ్ప్రభ"

వాడు ఏడుస్తూ 'ఊ ఊ ఆ ఆ' అన్నాడు. పైపులో నుంచి మా పాప ఆ ఆ ఊ అంది. వాడలా వింత వింత శబ్దాల్తో అరుస్తున్నాడు. వాటికి ప్రతిగా అరుస్తూ మా పాప మెల్లమెల్లగా బయటికి రావటం కనిపించింది.

వాళ్ళ భాష అపూర్వమైనదిగా తోచింది.

ఆ అబ్బ, బ్బా, ఆ, అన్నాడు వాడు "అయ్యో, ఇరుక్కుపోయావా మోకాళ్ళు సరిగా ఉంచు" అన్నాడేమో.

బ్బా, ఆ, ఊ, బ్బా అంది పాప "అలాగే అలాగే" అంది పాప.

కులమతాలకు, ఆర్థిక వ్యత్యాసాలకు అతీతమైన భాషలో మాట్లాడుకున్నారు. మెల్లగా పాప బయటకొచ్చింది.

మా ఆవిడ పాప నెత్తుకుని ఒళ్ళంతా తడిమేసింది. ఆనందంతో గుండెలకద్దుకుంది. ముద్దు పెట్టుకుంది.

"నా బంగారు కొండ. దెబ్బలు తగల్లేదు కదరా!" అంటూ, గీసుకుపోయిన మోకాలు, మోచేతుల్ని ఆప్యాయంగా అద్దింది.

ఏమనుకుందో లోపలికెళ్ళి ఓ బిస్కట్ ప్యాకెట్ తెచ్చి ఆ పిల్లాడికిచ్చింది. రోజూ రమ్మని పిల్లతో చెప్పింది. "ఇక్కడ ఆడుకోండి" అంది.

ఆవిడలోని మానవత్వపు కిటికీ తెరుచుకున్నందుకు నాకెంతో ఆనందమయ్యింది.


Maddi MUSCLE OIL

భాధలనన్నిటినీ కట్టిపెట్టి
ఉపశమనాన్ని తట్టిలేపి
ఉత్సాహాన్ని ఉగ్రూతలూగించే
ఏకైక ఆయుర్వేద ఆయుధం

400 ఏళ్ళనాటి ఆయుర్వేదపు స్వర్ణయుగం నుంచి తరతరాలుగా కొనసాగుతూ వస్తోంది మద్ది మజిల్ ఆయిల్. మీ శరీరంలో వేళ్ళలా పాతుకుపోయిన నొప్పులు, బెణుకులు, అన్నివాతరోగాలు, వాపులు, కండరాలు, కీళ్ళనొప్పులు, నడుం నొప్పి, జలుబు, తలనొప్పి, కీళ్ళవాతం, మోకాళ్ళ నొప్పులు, స్పాండిలైటిస్, కంప వాతములను కూకటి వేళ్ళతోసహా పెకిలించి బాధాశేషం లేకుండా బాధ్యత వహించే అద్భుతమైన అయస్కాంతం మైమరపించే మంత్ర దండం 'మద్ది' మజిల్ ఆయిల్. ఆధునిక యుగంలో కలిగే నొప్పులు, భాదలనుంచి విముక్తి కలిగించడానికి ఇది ఎంతో ఆదర్శ ప్రాయమైంది. సుతిమెత్తగా పూస్తేనే చాలు. క్షణాల్లో నొప్పులు మాయం అవుతాయి. రుద్దవలసిన పనిలేదు.




నొప్పులకు
బాధలకు
నమ్మకమైన నివారణ

నిమిషాల్లో హాయిగొలిపే నివారణ

Maddi
ఫార్మాస్యూటికల్స్ ప్రై లిమిటెడ్.
1-4-/880/2/6, గ్రౌండ్ ఫ్లోర్, SBH కాలని, న్యూ బాకారామ్,
హైదరాబాదు - 500 380. ఫోన్ : 619067

QUEST TM/MP/343/994

★ Available in all leading Medical Stores in Hyderabad & Secunderabad. ★ Dealership enquiries solicited all over A.P. ★ For orders placed through post, please send Rs.21/- per 20 ml bottle along with Rs.10/- mailing charges.